# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 13.4.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 288 ‖ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


పాడ్యమి

ఆదివారం, సూర్యోదయం: 6-02, సూర్యాస్తమయం: 6-32. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి పూర్తి. నక్షత్రం: చిత్త రాత్రి 9-10 వరకు. వర్జ్యం: రాత్రి 3-28 నుంచి తెల్లవారుజామున 5-16 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-57 నుంచి సాయంత్రం 6-30 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-51 నుంచి సాయంత్రం 5-40 వరకు. అమృతకాలం: పగలు 1-57 నుంచి పగలు 3-46 వరకు. అశ్విని కార్తె, రవి మేష సంక్రమణం రాత్రి 3-21 గంటలకు.

## బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు అనుమతి

› 10



## 3 నెలల్లో నిర్ణయం తీసుకోవాలి

- గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశం
- మీ అధికారాలు మా న్యాయ సమీక్ష పరిధిలోకి వస్తాయని స్పష్టీకరణ
- దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతికి కీలక ఆదేశాలు › 11

## మేం ధాన్యం దించుకోం!

రాష్ట్ర ప్రభుత్వానికి రైస్‌మిల్లర్ల అల్టిమేటం

యాసంగి ధాన్యం దించుకునేందుకు ససేమిరా

రైస్ అవుట్ టర్న్ రేషియో తేల్చాలని డిమాండ్

నేటికీ సమావేశం లేదు.. ఒప్పందమూ జరగలేదు

హైదరాబాద్, ఏప్రిల్ 12(నమస్తే తెలంగాణ): ఇప్పటికే నత్తనడకన సాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై మరో పిడుగు పడనున్నది. ప్రభుత్వంపై రైస్‌మిల్లర్లు సహాయ నిరాకరణకు సిద్ధమవుతున్నట్టుగా తెలుస్తున్నది. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సీఎమ్మార్‌లో భాగస్వామ్యం › 7వ పేజీలో



### సన్నాల రైతు నిలువు దోపిడీ

- మిల్లర్లు చెప్పిందే వేదం.. రాసిందే ధర
- బోనస్ అటుంచి మద్దతు ధరే కరువు › 7
- క్వింటాకు రూ.2,100 మించని వైనం
- ఈవైపు కన్నెత్తిచూడని జిల్లా మంత్రులు
- రైతులు రోడ్డెక్కితేనే అధికారుల హడావుడి
- ప్రభుత్వ తీరుపై అన్నదాతల మండిపాటు

## అరెస్టుకు కారణాలు తెలపడం తప్పనిసరి › 11

ఉల్లంఘిస్తే అదే బెయిల్‌కు ఆధారం

అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు

## రేపు భూభారతి పోర్టల్ ప్రారంభం

రాష్ట్రవ్యాప్తంగా మూడు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి › 12

## ఇప్పటికి రాలిన మట్టిపూలు 471

మరో కౌలురైతు బలవన్మరణం › 7

## యూపీఐ సేవలకు మళ్లీ అంతరాయం

నెలలో నాలుగోసారి ప్రజలకు ఇబ్బందులు › 11


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

| | | |
|---|---|---|
| 12 గుడ్ల రిటైల్ ధర ₹ 60 | ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 120 | డ్రస్డ్ స్కిన్‌తో కిలో 206 |
| | రిటైల్ లైవ్ బర్డ్ కిలో 142 | స్కిన్‌లెస్ కిలో 234 |

Conditions Apply.




## మరో రెండు జింకలు మృతి

హెచ్‌సీయూలో విషాదం › 2



› 2

## అది ముమ్మాటికీ ప్రభుత్వ భూమే

ఇందులో ఎలాంటి వివాదాలు లేవు

- టీజీఐఐసీ బాండ్లతో 10వేల కోట్ల రుణం
- మాకు రుణం ఇచ్చింది ఐసీఐసీఐ బ్యాంకు కాదు
- మధ్యవర్తిత్వం చేసిన సంస్థకు ఫీజు చెల్లించాం
- సీఎంగా రేవంత్‌రెడ్డే ఉంటరు.. ఉండి తీరుతరు
- విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు

# రూ.10 వేల కోట్ల రుణానికి.. కమీషన్ ₹170 కోట్లా!



వరంగల్‌లో బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం కేటీఆర్‌కు రూ.10వేల విరాళం అందిస్తున్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో 400 ఎకరాల అటవీ భూమిని కుదవపెట్టి డబ్బులు తెచ్చామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ చెప్తుంటే అలాంటిదేమీ లేదని ఓ మంత్రి ప్రకటనలు ఇస్తున్నరు. యూనివర్సిటీ భూములు కుదువ పెట్టారా? అమ్మారా? దోచుకున్నారా? అనే విషయంపై తేల్చుకునేందుకు ముందుగా కాంగ్రెస్ నాయకులంతా ఒక చోట కూర్చుని మాట్లాడుకుని చెప్పదల్చుకున్నదేదో స్పష్టంగా చెప్పాలి.

\- కేటీఆర్

### సీఎం రేవంత్, బీజేపీ ఎంపీ కలిసి ఓ బ్రోకరేజీ సంస్థకు ముడుపులు

- ఆ ఎంపీ, రేవంత్ దందాలను బయట పెడుతం
- కాంగ్రెస్ సంచులు మోస్తే బీజేపీ చెప్పులు మోస్తున్నది
- ఢిల్లీ పార్టీలతో తెలంగాణకు న్యాయం జరగదు
- ఆర్ఆర్ ఫండ్ కలెక్ట్ చేస్తున్నారని విమర్శించిన మోదీ గొంతు ఇప్పుడెందుకు మూగవోయింది?
- రేవంత్ అవినీతిపై విచారణకు ఆదేశించరెందుకు?
- మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం గురించి.. మంత్రి శ్రీధర్ బాబుకు ఏమైనా తెలుసా?
- రజతోత్సవ సభకు భారీగా జన సమీకరణ
- కరీంనగర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కరీంనగర్, ఏప్రిల్ 12 (నమస్తే తెలంగాణ) : కంచ గచ్చిబౌలి భూమిని లిటిగేషన్లలో ఇరికించి డబ్బులు తెచ్చుకొనేందుకు ఓ బీజేపీ ఎంపీ, సీఎం రేవంత్‌రెడ్డి కలిసి పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. సదరు ఎంపీ ముంబయికి చెందిన ఓ బ్రోకరేజీ సంస్థను ముందుకు తెచ్చారని, ఆ సంస్థకు కమీషన్ రూపంలో రూ.170 కోట్లు లంచమిచ్చి సీఎం రేవంత్‌రెడ్డి రూ.10 వేల కోట్ల రుణం తెచ్చుకున్నారని › 2వ పేజీలో



## పద్మశ్రీ వనజీవి రామయ్య ఇకలేరు

- గుండెపోటుతో హరిత ప్రేమికుడి హఠాన్మరణం
- 50 ఏండ్లుగా మొక్కలే ప్రాణంగా జీవనం
- శోకసంద్రంలో మునిగిన పర్యావరణ ప్రేమికులు
- సంతాపం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ, సీఎంలు రేవంత్, బాబు, కేంద్రమంత్రులు, ప్రముఖులు
- పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం: కేసీఆర్
- నేడు రెడ్డిపల్లిలో రామయ్య అంత్యక్రియలు

ఖమ్మం, ఏప్రిల్ 12 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : హరిత ప్రేమికుడు, పద్మశ్రీ దరిపల్లి రామయ్య(87) అలియాస్ వనజీవి రామయ్య శనివారం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వనజీవి రామయ్య మృతితో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. మరణానికి ఒక్కరోజు ముందు సైతం తన దైనందిన కార్యక్రమంలో భాగంగా విత్తనాలు సేకరించి ఇంటికివచ్చిన రామయ్య, తన స్వగృహంలో రాత్రి భోజనం చేసి పడుకున్నారు. నిత్యం తెల్లవారుజామున › 12వ పేజీలో





